# 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును ఖండిస్తున్నాను -చింతామోహన్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.29**

ప్రతిపక్షాలను సర్వనాశనం చేసే దానికి 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం తెచ్చింది. భారతదేశానికి మంచిది కాదు. ప్రతిపక్షాలను గౌరవించి, కలుపుకుని వెళ్లాల్సిన అధికార పార్టీ, ప్రతిపక్షాలను దెబ్బ కొట్టాలని కుట్రతో ఈ బిల్లును తెచ్చారు. కమ్యూనిస్టులు ప్రతిరోజూ ప్రజా సమస్యలపై ధర్నాలు చేస్తుంటారు. 30 రోజులు జైల్లో పెట్టితే, చట్టసభలకు ప్రాతినిత్యం కోల్పోవాలా?. దేశంలో పది మంది ముఖ్యమంత్రులపై కేసులున్నాయి. చంద్రబాబు నాయుడు పై కూడా 10 కిపైగా కేసులు ఉన్నాయి. ఎందుకు పెట్టారో నాకు తెలియదు. ఎన్నికల అఫిడవిట్లో వుంది. నియంతలు ఆలోచించే ఆలోచనా విధానం కేంద్రం కలిగి ఉంది. అందుకే 130వ రాజ్యాంగ సవరణ చేశారు. ప్రతిపక్షాలను దెబ్బ కొట్టే, ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. శ్రీలక్ష్మి ఐఏఎస్. ఒక మహిళా ఐఏఎస్ ఆఫీసర్ పై వైసిపి వాళ్లు కించపరుస్తూ, వ్యక్తిగత విమర్శలు చేశారు. వైసీపీ నాయకులు శ్రీ లక్ష్మీపై చేసిన విమర్శలను ఖండిస్తున్నాను. శ్రీలక్ష్మి ఐఏఎస్ కాపు సామాజిక వర్గానికి చెందినవారు. 22 ఏళ్లకే ఐఏఎస్ పాసయ్యారు. ఎస్సీ ఐపీఎస్ ఆఫీసర్ ను పెళ్లి చేసుకుంది. 11 విగ్గులు, 55 లక్షల రూపాయలు. చీర ఒకటిన్నర లక్ష అని ఆరోపించారు. పండగ పూట, ఒక మహిళ చీర కట్టుకుంటే దానిపై కూడా విమర్శలు చేయడం బాధాకరం. రాజశేఖర్ రెడ్డి ఎక్కడ సంతకాలు పెట్టమంటే, అక్కడ సంతకాలు పెట్టి, శ్రీలక్ష్మి జైలుకు పోయారు. వైయస్సార్ మాటలు విని, సంతకాలు పెట్టి, తన ఐఏఎస్ కెరీర్ ను శ్రీలక్ష్మి పోగొట్టుకుంది. చీఫ్ సెక్రటరీయే కాదు, క్యాబినెట్ సెక్రటరీ హోదాకి వెళ్తుందని అనుకున్నాను. అలా జరగలేదు. రైతులు – సినిమా ప్రొడ్యూసర్లు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రాక, కష్టాలు, నష్టాలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం 7000 రూపాయలు ఇచ్చింది. అది ఏ మూలకు సరిపోతుంది? సినిమా ప్రొడ్యూసర్లకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? రైతులు పండించే పంటలకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలి. హంద్రీ– నీవా తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జగన్ మరోసారి ప్రారంభించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మూడోసారి ప్రారంభించబోతున్నారు. రష్యా చమురు. ఇరాన్, రష్యా నుంచి చమురు భారతదేశానికి దిగుమతి అవుతోంది. ఇరాన్ నుంచి వచ్చే దిగుమతి ధర పెట్రోల్ బంకుల్లో కనిపిస్తోంది. ఇరాన్ కంటే, రష్యా వాళ్లు చమురు 75% తగ్గించి మనకి ఇస్తున్నారు. రష్యా నుంచి లీటర్ 25 రూపాయలకు వస్తోంది. దాన్ని ఎవరెవరికి ఇస్తున్నారు?? రష్యా చమురు దిగుమతుల్లో అవినీతి దాగి ఉంది. బ్యాంకు రుణాలు. బ్యాంకులు ఇస్తున్న మొత్తం రుణాల్లో 5% మాత్రమే రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు రుణాలు అందుతోంది. 95% బ్యాంకు రుణాలు కోటీశ్వరులు తీసుకుంటున్నారు. 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు. గుజరాత్ లో ఎంత? ఏపీలో ఎంత? తెలంగాణలో ఎంత? తమిళనాడులో ఎంత? కర్ణాటకలో ఎంత? రుణమాఫీ చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలి. వంద కోట్ల రూపాయలు పైబడిన ఎన్ పి ఏ. రుణమాఫీలో మతలబు దాగి ఉంది. లక్ష కోట్లు అవినీతి దాగి ఉంది. రష్యా చమురు దిగుమతులు, బ్యాంకు రుణాలు మాఫీ పై కేంద్రం ప్రకటన చేయాలని చింతామోహన్ డిమాండ్ చేశారు.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# ఈ నెల 31, సెప్టెంబర్ 1,2 తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం ..

## కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్,29**

ఈ నెల 31వ తేదీన ఉదయం సరఫరా అనంతరం నెహ్రూ నగర్ రిజర్వాయర్ నుండి హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్ త్రాగునీటి సరఫరా జరిగే 900 ఎంఎం దయా పైప్ లైన్ కు నెహ్రూ నగర్ పంప్ హౌస్, సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఇంటర్ కనెక్షన్ చేయాడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు సిద్దం చేశారని, ఏఈల వారీగా త్రాగునీటి సరఫరా చేసేలా వాటర్ ట్యాంకర్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కోసం తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లోని ఫిల్టరేషన్ పాయింట్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీని వలన 31వ తేదీ సాయంత్రం నుండి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం వరకు త్రాగునీటి సరఫరా అంతరాయం కల్గునని, 2వ తేదీ సాయంత్రం నుండి పాక్షికంగా 3వ తేదీ ఉదయం నుండి యధావిదిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. పనుల వలన నగరంలోని హెచ్ఎల్ఆర్, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, ఏటి అగ్రహారం, ఏఎంసి, హోసింగ్ బోర్డ్ కాలనీ, కోర్ట్ కాంపౌండ్, కెవిపి కాలనీ, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదా కాలనీ, రెడ్డిపాలెం, గోరంట్ల, నగరాలూ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకి అంతరాయం



కల్గుతుందన్నారు. కావున నగర ప్రజలు గుంటూరు నగర పాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# తెలుగు భాషకు మార్గదర్శి గిడుగు

## ప్రజాసేవకు ప్రతీక హరికృష్ణ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.29.**

తెలుగు సాహితీ జగత్తులో అజరామరుడైన మహాకవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి మరియు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, మహానటుడు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన 'వ్యావహారిక భాషా ఉద్యమం' ద్వారా తెలుగు భాషను ప్రజలకు దగ్గర చేసిన గొప్ప వ్యక్తి. గిడుగు రామమూర్తి జయంతి ప్రతి తెలుగు మనిషికి గర్వకారణం. ఆయన ఆలోచనలు, రచనలు మన భాషను మరింత బలపరిచాయి" అని పేర్కొన్నారు. అలాగే, "నందమూరి హరికృష్ణ సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ విశేషమైన గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజలకు దగ్గర చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన నిస్వార్థ సేవా స్ఫూర్తి, సాదాసీదా జీవన విధానం ప్రతి కార్యకర్తకు ఆదర్శం. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం ఎప్పటికీ మరువలేనిది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# ఆదమరిస్తే అంతే

## రోడ్డును ఆక్రమించిన ముళ్ళ చెట్లు

**పెన్ పవర్, బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

బాపట్ల పర్చూరు మధ్య రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు నడిరోడ్డు పైకి వచ్చి ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందిగా మారాయి ఇటీవల కాలంలో వృద్ధ దంపతులు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ప్రక్కకు వెళ్ళగా ముళ్ళ చెట్లకు తగిలి ద్విచక్ర వాహనం అదుపుతప్పి వృద్ధ దంపతులకు గాయాలయ్యాయి ఈ విషయాన్ని గత ఆరు నెలల నుండి ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేసిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ రహదారి వెంట ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు మండిపడుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులు పరిశీలించి ఈ రోడ్డు వెంబడి ఉన్న ముళ్ళ చెట్లను తొలగించకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి కూడా వస్తాయని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు





**పెన్ పవర బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బాపట్ల లోని సూర్యలంక బీచ్ లో సెప్టెంబర్ 26,27.28 తేదీలలో బీచ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమమునకు ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎక్కువ సంఖ్యలో తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు విచ్చేస్తారని అన్నారు.ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతిరోజు వివిధ రకాల కార్యక్రమాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలను ఆహ్లాదకరమైన సముద్రతీరంలో నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో బీచ్ క్రీడలు,పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించే విధంగా ఉండాలన్నారు. సంగీతం, నృత్యం, వినోదం వంటి కార్యక్రమాలను తెలుగు సినీ ప్రముఖులచే ఏర్పాటు చేయాలని, తద్వారా ఎక్కువమంది ఈ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో లేజర్, సాహసోపేతమైన విన్యాసాలు, గాలిపటాల ఎగరవేయటం, పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం, సెల్ఫీ పాయింట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ స్టాల్స్ లో భోజన ప్రియులను ఆకట్టుకునే విధంగా వివిధ రకాలైన తెలుగు సాంప్రదాయ వంటకాలను ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకుల కోసం చేనేత, జీడిపప్పు ప్రాసెసింగ్, మత్స్యకార పనులను తెలియజేసే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సూర్యలంక బీచ్ లో మూడు రోజుల పాటు జరిగే పర్యాటక దినోత్సవ కార్యక్రమాలకు వేలాది సంఖ్యలో సందర్శకులు ఇచ్చేస్తారని వారి కొరకు వాహనాల పార్కింగ్కు స్థలాలను నిర్దేశించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాపట్ల పట్టణంలోనూ, సూర్యలంక బీచ్ పరిసర ప్రాంతాలలో రద్దీని నియంత్రించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ శాఖకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా సూర్యలంక బీచ్ పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రామాపురం బీచ్ లో కూడా మూడు రోజు పాటు సాంస్కృతిక,వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం లో భాగంగా సెప్టెంబర్ 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సూర్యలంక బీచ్ కు వస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఆయన పోలీస్ యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. సూర్యలంక బీచ్ ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు గాను పలు కార్యక్రమాలకు ముఖ్యమంత్రివర్యులు శంకుస్థాపనలు చేస్తారని ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్ లో పర్యాటక దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు మరియు వాహనాల పార్కింగ్కు స్థలాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లక్ష్మీ ప్రసన్న, బాపట్ల పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇతర అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌కి అందుబాటులో ఉన్న బస్ సర్వీసులు..




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**

గుంటూరు నుండి ఉదయం :- 8:15, 8:40, 8:50
మధ్యాహ్నం :- 3:20 ,3:35 , 4:15
తెనాలి నుండి ఉదయం :- 7:50 , 8:10, 8:40
మధ్యాహ్నం :- 3:05
పొన్నూరు నుండి ఉదయం :- 7:15, మధ్యాహ్నం:3:20
మాచర్ల నుండి ఉదయం 5:15 , మధ్యాహ్నం 12:45
వినుకొండ నుండి ఉదయం 6:30 , మధ్యాహ్నం 1:15
గురజాల నుండి ఉదయం 6:00, మధ్యాహ్నం 1:30
నర్సరావుపేట నుండి ఉదయం 7:40, మధ్యాహ్నం 2:25
పిడుగురాళ్ల నుండి ఉదయం 6:45 , మధ్యాహ్నం 2:15
సత్తెనపల్లి నుండి ఉదయం 7:45 , మధ్యాహ్నం 3:15...

## ఏపీ అబ్దుల్ కలాం జాతీయ సేవారత్న అవార్డుకు ఎన్నికైన మామిడాల శ్రీనివాస్ రావు..

### ప్రతిభ క్రీడ మరియు సాంస్కృతిక సంస్థ అధినేత ప్రతిభ అడపరాజు..



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**

ప్రతిభ క్రీడ మరియు సాంస్కృతిక సంస్థ అధినేత ప్రతిభ అడపరాజు ఆధ్వర్యంలో ఏపీ అబ్దుల్ కలాం జాతీయ సేవారత్న అవార్డుకు ఎన్నికైన మామిడాల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్ గుంటూరు జిల్లా ప్రజలకు నాయకులకు అధికారులకు ఉత్తమ విలేకరిగా సేవా భావంతో ప్రజలకు సేవ చేయొచ్చు అధికారులకు నాయకులకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా విలేకరీ గా ప్రజల మననాల పొందుతూ అందరివాడేగా పేరుపొందిన విలేఖరి అవార్డుకు ఎన్ని కావడం సంతోషదాయకం ఎంతో ప్రతిష్టాత్మకైనా ఈ అవార్డు గుంటూరు ప్రజలకు అంకితం ప్రజా సమస్యలు అధికారులకు నాయకులు తెలియజేస్తూ తన పనిని దైవంగా భావిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వీరుడు ఎన్ని అవార్డులు ఉన్నా చిరునవ్వే తన ఆయుధంగా స్నేహమే ప్రాణంగా ఓర్పుతో సహనంగా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూసిన వ్యక్తి అవార్డు గ్రహీత అవార్డులు రావడం ఆనందదాయకం బాధ్యతను మరింత పెంచినవి భారతదేశంలో గొప్ప వ్యక్తులలో ఒకరు అబ్దుల్ కలాం అలాంటి ఆయన పేరుతో ఇస్తేనే అవార్డు.

## మూడవ విడత రీ సర్వే వేగవంతం చేయాలి

### ఆర్డీవో రామలక్ష్మి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,29:**

మండల పరిధిలో మూడో విడత భూముల రీ-సర్వే వేగవంతం చేయాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో మండల,గ్రామ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ రామలక్ష్మి మాట్లాడుతూ మండలం పరిధిలో మిగిలి ఉన్న ఆరు గ్రామాల కు చెందిన భూములను రీ-సర్వే చేయాలని ఆమె అధికారులు సూచించారు. ఓలేరు, పెసర్లంక, పెదలంక, పెదపులివర్రు, వెల్లటూరు, అద్దేపల్లి గ్రామాలకు చెందిన పొలాల వెరిఫికేషన్ చేసి రికార్డులు అప్డేట్ చేయాలని ఆమె పేర్కొన్నారు. భూములకు సంబంధించిన రైతులను పొలాలకు పిలిపించి సర్వే చేయాలని,వారి వద్ద ఉన్న ధృవపత్రాలను తీసుకోవాలని,ఆన్లైన్ కానీ భూములను ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ లో తక్షణమే అప్లై చేయాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ ఇన్ ఎలిజిబుల్ లిస్టు ని త్వరిత గతిన పూర్తి చేయాలని,సుమోటో కుల ధృవీకరణ పత్రాలను నిర్ణీత ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి,ఆర్డీవో కార్యాలయ డిఐఓ, ఇన్చార్జ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ మరియు విఆర్వోలు మండల,గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. కోసమేరుపు ఎఫ్ పి ఎల్ ఆర్ అర్జీలను ఆన్లైన్ చేయు క్రమంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించుట పట్ల ఆర్డీవో రామలక్ష్మి అసహనం వ్యక్త పరిచారు.

# క్రీడా ప్రతిభా అవార్డుల ప్రదానం

### ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు










**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆధీనంలో శుక్రవారం నరసరావుపేటలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన క్రీడా ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు. 2025వ సంవత్సరంలో విద్యార్థులు సాధించిన క్రీడా విజయాల ఆధారంగా జిల్లాలోని ఐదు పాఠశాలలు ఎంపికైనవి. ప్రథమ స్థానాన్ని ఏ.ఎం.జి. హైస్కూల్, చిలకలూరిపేట సాధించగా, ఈ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కూడా పొందింది. ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్, నందిగామ, తృతీయ స్థానంలో గుడ్ షెపర్డ్ హైస్కూల్, వినుకొండ, నాల్గవ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పెదమక్కెన, ఐదవ స్థానంలో మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నిలిచాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ – క్రీడలు విద్యార్థులలో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మన జిల్లా విద్యార్థులు సాధించిన విజయాలు గర్వకారణం అని అన్నారు. ఏ.ఎం.జి. హైస్కూల్ జిల్లాలో ప్రథమ స్థానంతో పాటు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయం అని కొనియాడారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్లు ఉదయ్ భాస్కర్, హుస్సేన్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్ కుమార్, పీడీ. చినరామయ్య, ఖాదర్ మిస్తాన్, నాగరాజు, అనిల్ దత్తా, సాంబశివరావు, అజీమ్, కపిల్, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉప ప్రణాళిక నిధులు దళిత గిరిజనుల అభివృద్ధికి వినియోగించాలి

### దళిత గిరిజన బడ్జెట్ వాచ్ – రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

దళిత గిరిజన నాయకులు ఎస్సీ ఎస్టీ ల కోసం రూపొందించబడిన ప్రత్యేక చట్టాల పై అవగాహన పెంపొందించుకుని ఆయా వర్గాలకు అండగా నిలబడాలని బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవ కుమార్ విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ వీ భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్షణ మరియు అభివృద్ధి కోసం రూపొందించబడిన అత్యాచారాల నిరోధక చట్టం, సబ్ ప్లాన్ చట్టాలు సమర్ధవంతంగా అమలు జరిగే విధంగా పర్యేక్షించాలని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా నిధులు పొంది వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలను అర్హులు అందుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని, కేటాయించిన నిధులు 100% ఖర్చు చేసే విధంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని కోరారు. ఈ కే వైసి, ఈ క్రాప్ నమోదు మరియు సిసిఆర్సి లేకపోవడం వలన దళిత రైతులు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ రూపొందించిన ఎస్. ఓ. పి నీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని దళిత గిరిజనుల సంఘాల నాయకులు పనిచేయాలని అన్నారు. దళిత నాయకులు యాతం మోజేష్ రాజు మాట్లాడుతూ సిటిజన్ ఆడిట్ నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం-1989 లో వచ్చిందని 2023లో నమోదైన అత్యాచారాల మొత్తం సంఖ్యలో తగ్గుదల చూపించినప్పటికీ ఇది ఆందోళన కలిగించే అంశంలుగా చట్టంలోని నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. న్యాయవాది దగ్గుమల్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల పై అమలకు రోజుకు సగటున 7 అత్యాచారాలు నమోదు అవుతున్నాయని, ప్రతి వారానికి 4 అత్యాచారాలు ప్రతి నెల 5 హత్యలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వెళ్లబుచ్చారు. 2023 సంవత్సరంలో నమోదైన కేసులు సంఖ్య 12.6% నికి తగ్గినప్పటికీ షెడ్యూల్ కులాల పై జరిగిన హత్యల సంఖ్య 2022లతో పోలిస్తే యధావిధిగా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి స్టేట్ మహిళా కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ రాము,గుదే రాజారావు, కంచర్ల చిట్టిబాబు, కొలా శరత్,కాగీతా కోటేశ్వరరావు, నరసింహులు, పి ప్రసాద్, టి శంకర్ ప్రసాద్, ఎం ప్రభాకర్ రావు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారు కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన, డాక్టర్ బ్లేస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ ఆధ్వర్యం లో కాళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు కళాశాల ఆడిటోరియంలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒక భారతీయ ఫీల్డ్ హాకీ ఆటగాడు, చరిత్రలో గొప్ప ఫీల్డ్ హాకీ ఆటగాడిగా పరిగణించబడి 1928, 1932 మరియు 1936లో ఫీల్డ్ హాకీలో భారతదేశానికి మూడు ఒలింపిక్ బంగారు పతకాలను సంపాదించడంతో పాటు తన అసాధారణ బాల్ నియంత్రణ మరియు గోల్-స్కోరింగ్ విన్యాసాలకు ప్రసిద్ధి అని తెలియజేశారు. 1928 నుండి 1964 వరకు ఎనిమిది ఒలింపిక్స్‌లో ఏడింటిలో భారతదేశం ఫీల్డ్ హాకీ ఈవెంట్‌ను గెలుచుకోవడంతో అతని ప్రభావం ఈ విజయాలకు మించి విస్తరించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. డాక్టర్ బ్లేస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్, టీచింగ్ అసోసియేట్స్, ఇతర బోధన మరియు బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 29**

అతివేగంగా వస్తున్న కారు ఢీకొని వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతు కూలీ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన రంగి శెట్టి జయచంద్ర రావు(55)ఉదయం 9 గంటలకు సైకిల్ పై 216 జాతీయ రహదారి మీదుగా పొలంలో నాటు వేస్తున్న మహిళలకు మంచినీరు సైకిల్ పై తీసుకు వెళుతున్నాడు. ఈ నేపద్యంలో చెరుకుపల్లి నుండి రేపల్లె వైపుకు 80 కిలోమీటర్ల వేగంతో వస్తున్న కారు సైకిల్ పై వస్తున్న జయచంద్రరావు ను ఢీకొట్టింది. ఈ సంఘటనలలో జయచంద్రరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య,వివాహాలు జరిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి, మృతదేహానికి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ శివయ్య తెలిపారు.



## హైవెండ్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ లో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైవెండ్ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బాల బాలికలకు బహుమతులను,సర్టిఫికేట్లను, మెడల్స్ ను అందజేశారు. హైవెండ్ హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయ్ చందర్రావు, మేనేజింగ్ -డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు లు మేజర్ జ్ఞానచంద్ గురించి వివరించి పిల్లలలో ఆటల పట్ల స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు ,ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు .

## మహిళా సాధికారితకు పెద్దపీఠ..!

**-స్త్రీశక్తితో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు..!**

**-కారంపూడిలో కదంతొక్కిన మహిళలు..!**

**-స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి,జూలకంటి..!**



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు:-29**

మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పురుద్ఘాటించారు. " సూపర్ సిక్స్ – సూపర్ హిట్ " లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు ఏర్పాటు చేసిన " స్త్రీ శక్తి – మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం" విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 8 వేల మందికి పైగా మహిళలు ఈ సభకు తరలివచ్చి, మహిళల ఆర్థిక చేయూతకు సంస్కరణాత్మక సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీతో వారి అభిమతాన్ని చాటుకున్నారు. ముందుగా స్థానిక మెయిన్ రోడ్డులో మహిళలు వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు, సూపర్ సిక్స్ పథకాలను మేళవించి వినూత్నంగా తయారు చేసిన గజ మాలతో మంత్రి గొట్టిపాటి, జూలకంటిలకు నియోజకవర్గ మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభ వేదిక వద్ద గర్భిణీ స్త్రీలకు మంత్రి, ఎమ్మెల్యే చేతులపై శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించి.. ఆశీర్వాదించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి, వేదికపై మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.., ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళల ఆర్థిక చేయూతకే తల్లికి వందనం, స్త్రీ శక్తి %--% మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం 1,2 పథకాలని ఆయన చెప్పుకొచ్చారు. అర్హులుగా ఉండి.., ఎవరికైనా పింఛన్ రాకుంటే.., వారు ప్రభుత్వాధికారులను సంప్రదిస్తే వారికి కచ్చితంగా పింఛన్ ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు కూటమి ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని, విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు కర్తవ్యమని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడా రాజీపడరని ఉద్ఘాటించారు. స్త్రీశక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసినందుకు కృతజ్ఞతగా ఇంతమంది మహిళలు ఇక్కడకి రావడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు అర్పించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

ప్రతి సంవత్సరం ఆగస్టు 29న ఘనంగా జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం పట్నంలోని స్టేషన్ రోడ్‌లో గల గాంధీ పార్క్ వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరంగా మాట్లాడారు. తెలుగు భాషా దినోత్సవం అనేది మన తెలుగు భాష యొక్క మధురమైన స్వరూపాన్ని, సమృద్ధిమైన సాహిత్య వారసత్వాన్ని, సాంస్కృతిక గొప్పతనాన్ని స్మరించుకునే పవిత్ర దినం అని అన్నారు. తెలుగు కవి, వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా జరుగుతుంది. గిడుగు తెలుగు భాషను సామాన్య ప్రజలకు సమీపం చేయడానికి, గ్రంథిక భాషకు బదులు మాట్లాడే వ్యావహారిక తెలుగును ప్రోత్సహించడానికి అమూల్యమైన కృషి చేశారు అని అన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ – తెలుగు భాషా దినోత్సవం మన సాంస్కృతిక వారసత్వానికి ఒక మైలురాయి. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన భాష మాధుర్యం, సౌందర్యం ఏ భాషలోనూ లేవు అని అన్నారు. ఇది మన గుర్తింపు, మన హృదయ స్పందన. మనం తెలుగు భాషను పరిరక్షించడం, ప్రోత్సహించడం, యువతలో భాషాభిమానాన్ని నింపడం అనే బాధ్యతను గుర్తుచేసుకోవాలి అని అన్నారు. డిజిటల్ యుగంలో ఇంగ్లీష్, ఇతర భాషల ప్రభావం పెరిగినప్పటికీ, మన తెలుగు భాషను మరచిపోకూడదు. పాఠశాలలు, కళాశాలలు, సాహిత్య సంస్థలు, కవితా సమ్మేళనాలు, వ్యాస రచనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భాషా చైతన్యాన్ని వ్యాప్తి చేయాలి అని అన్నారు. గిడుగు రామమూర్తి ఆలోచనలు మనకు మార్గదర్శకాలుగా ఉంటాయి. మన తెలుగు భాష శాశ్వతంగా వెలుగొని, ప్రపంచవ్యాప్తంగా మన గొప్పతనాన్ని తెలియజేయాలి అని అన్నారు. తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు అర్పించిన తర్వాత, ఎమ్మెల్యే ప్రజలతో మమేకముగా మాట్లాడి, తెలుగు భాషను రోజువారీ జీవితంలో ఎక్కువగా వాడమని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవం సందర్భంగా పట్నం పట్టణంలో వివిధ చోట్ల సాహిత్య సదస్సులు, కవితా పఠనాలు, భాషా పోటీలు జరిగాయి.తెలుగు భాషా దినోత్సవం ద్వారా మన భాషా వైవిధ్యాన్ని, చరిత్రను సంరక్షించడానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి స్థానిక నాయకులు, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, సాహితీవేత్తలు, భాషా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ముమ్మనేనినాని నిరుపేదలకు ఆర్థిక సాయం



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 29**


నీరుపేదరిక నిర్మూలనలో భాగంగా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా పీ-4 కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఉప సర్పంచ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని పేదలకు సాయం అందించటం అభినందనీయమని మెప్మా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్లోని ఎస్టీ ఏరియాలో పేదలకు నాని సహాయం చేశారు. భర్తను కోల్పోయి బడ్డీ కొట్టుపై జీవనం సాగిస్తున్న కళ్ళేపల్లి కోటేశ్వరికి 5వేల రూపాయలు, ఐదు వేల విలువైన సరుకులు అందించారు. పూరింటిలో నివసిస్తున్న కూతాడ పద్మకు కుట్టుమిషన్ ను అందించారు. ప్రత్యేకాధికారి సాయిబాబు, చల్లపల్లి ఎంపీడీఓ ఏ.వి.రమణ ల చేతులమీదుగా లబ్ధిదారులకు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ వేముల హరికృష్ణ ఉన్నారు.

## జాతీయ రహదారి పై ప్రమాదం

### *కారు ఢీకొని రెండు గొర్రెలు మృతి*

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 29:**

మండలంలోని గణపవరం సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రంరోడ్డు ప్రమాదంలో రెండు గొర్రెలుమృతి చెందాయి. గుంటూరు వైపు నుండి చిలకలూరిపేటవైపు వెళ్తున్న ఒక కారు, గణపవరం గ్రామం వద్దకు రాగానే రోడ్డు దాటుతున్న గొర్రెల మందను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కారు డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గొర్రెల పశువైద్యశాలకు పంపించడం జరిగింది.




## తెలుగు భాష మధురమైనది

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

ప్రపంచ భాషలన్నిటిలోకెల్లా తెలుగు అత్యంత మధురమైనదని బాపట్ల ఆర్డిఓ పీ గ్లోరియా అన్నారు. గిడుగును స్ఫూర్తిగా తీసుకుని,దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె చెప్పారు. తెలుగు అజంతా భాష ఆని,దానికి ఏ భాష సాటి రాదని ఆమె వివరించారు. మాతృభాషను పరిరక్షించుకోపోతే ,జాతికి మనుగడ ఉండదని ఆమె పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత తెలుగు తల్లి విగ్రహానికి,గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. మోదుగుల శ్రీరామ్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ‘ తెలుగు తల్లి’ గీతాన్ని ఆలపించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ తెలుగు భాషకు బాపట్ల పురిటిగడ్డగా అలరారుతోందని తెలిపారు.తెలుగు లిపి, తెలుగు పద్యం బాపట్లలోనే పురుడు పోసుకోవడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.



తాసిల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ బాపట్ల కు చెందిన ఎందరో కవులు తెలుగు భాషను సుసంపన్నం చేశారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులందరూ తెలుగును ఆదరించి, బాపట్ల ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డి, చిత్రకారుడు జీవి, కళాశాల అధ్యాపకుడు హనుమాన్జి, నాయకులు కర్పూరపు రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు అంతకంతకూ పెరుగుతున్న గ్రాఫ్ - రాచకొండ లక్ష్మయ్య





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**

దేశంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రాఫ్ అంతకంతకూ పెరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ – 3లో నిలిచారు. మూడ్ ఆఫ్ ది నేషన్, ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ పేరుతో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే సర్వే నిర్వహించింది. ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో స్థానంలో నిలిచారు. గతేడాది ఆగస్టులో నిర్వహించిన సర్వేలో ఐదో స్థానంలో నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు.ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి నాలుగో స్థానానికి ఎగబాకారు. తాజాగా నిర్వహించిన సర్వేలో మూడో స్థానానికి వచ్చారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఫస్ట్ మొదటి స్థానంలో ఉండగా.బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రెండో స్థానంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతోంది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే 5 హామీలను ప్రభుత్వం అమలు చేసింది. పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఫ్రీ బస్సు, తల్లికి వందనం లాంటి పథకాలు ఈ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చాయి. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ.ఒక్కో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టాలెక్కిస్తున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29:**

బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం పక్కన శ్రీ భావపూరి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , బిల్డర్స్, వెంచర్స్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు .మందపాటి ఆంధ్రీయ ప్రెసిడెంట్,బొట్టు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రెటరీ మొవ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, ట్రెజరర్ ఒంగోలు రత్తయ్య మరియు కార్యవర్గ సభ్యులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజీ కాలువల పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం స్టేషన్ రోడ్‌లోని గాంధీ పార్క్ సమీపంలో డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బందితో చర్చించి, నరసరావుపేట మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా పట్టణంలో సమస్యలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్సా పాలెం కాలువ అడ్డంకి తొలగింపు

### ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు సత్వర చర్యలు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

ఇస్సా పాలెం నుంచి జొన్నలగడ్డ వైపు వెళ్లే మేజర్ కాలువలో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయిన సంఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంటనే స్పందించారు. ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని, కాలువలోని చెత్తను తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే సత్వర చర్యలతో కాలువ సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని తెలిపారు.చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొని ప్రజలు సహాయ సహకారాలందించారు.

# కనువిందుగా చేసిన గణనాథుల శోభాయాత్ర

**శుక్రవారం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాలు.**

**గత మూడు రోజులుగా మండపాలలో పూజలు అందుకొని నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాథులు.**

**మేళ తాళాలు ,తప్పెట్ల మోతలతో యువతి యువకుల కేరింతలతో సాగిన గణనాథుల శోభాయాత్ర.**

**రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలను పంచుకున్న యువతి యువకులు.**







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలలో గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు ట్రాక్టర్ల పై కొలువు తీరి శుక్రవారం నిమజ్జనానికి శోభయాత్రగా తరలి వెళ్లారు. ఆ అపురూప దృశ్యాలు చూపరులకు కనుల విందుగా చేశాయి .వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు పట్టణంలో 14 వీధులలో మండపాలు ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. ఆ సందర్భంగా గత మూడు రోజులుగా మండపాలలో భక్తులు విఘ్నేశ్వర స్వాములకు పూజలు చేశారు .కాగా శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండపాలలో గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను శుక్రవారం ప్రత్యేక ట్రాక్టర్లకు అలంకరించి శోభాయాత్ర చేస్తూ నిమజ్జనానికి తరలించారు. కొమరోలు పట్టణం లోని పలు వీధులలో ఏర్పాటుచేసిన గణనాథులు ట్రాక్టర్ల పై ఆసీనులై వరుస క్రమంలో బారులు తీరి ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై శోభాయాత్ర గా నిమజ్జనానికి తరలి వెళ్ళాయి .ఆ సందర్భంగా మేళ తాళాలు, కనక తప్పెట్లు ,కొన్ని రకాల మృదంగ వాయిద్యాల మధ్య యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ ,కేరింతలు కొడుతూ ఆనందోత్సవాలను పంచుకున్నారు .గణనాధుల శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర ప్రధాన ఆర్ఎంబి రోడ్డుపై సాగటంతో వాహన రాకపోకులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. శోభాయాత్రను తిలకించేందుకు కులమతాలకతీతంగా ప్రజలు ప్రధాన రోడ్డుపైకి రావడంతో ఆ ప్రాంతమంతా జన సందోహంగా మారింది కొమరోలు పరిసర ప్రాంతాలలోని చెరువులలో నీరు లేకపోవడంతో .గణనాథులను రాజుపాలెం చెరువుల వద్దకు తరలించి నిమజ్జనం చేశారు. కాగా కొమరోలు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో కూడా శుక్రవారం గణనాథుల శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.

# మూడు నెలలు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగింపు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 29**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్శు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్శు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ గ్రామాన ఆనందోత్సవాలతో సాగిన వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలం పాటలు

**మూలపల్లిలో అత్యధికంగా 1,10,116 రూపాయలకు**

**స్వామివారి లడ్డును కైవసం చేసుకున్న ధనిరెడ్డి వెంకట దక్షిత్ రెడ్డి**







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం కొమరోలు లోని పలు గ్రామాలలో గల వినాయక స్వామి ఆలయాల్లో నిర్వహించిన వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలం పాటల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొమరోలు మండలం రెడ్డిచర్ల పంచాయతీలోని మూలపల్లి గ్రామంలో నిర్వహించిన వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలంపాటలో ఆ గ్రామానికి చెందిన ధని రెడ్డి వెంకట దక్షిత్ రెడ్డి 1,10, 116 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. రెడ్డి చర్ల నిర్వహించిన లడ్డూ వేలంపాటలో ఆ గ్రామానికి చెందిన చిన్నమరాజు శివ శంకర రాజు 70,116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. తాతిరెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో నిర్వహించిన వేలంపాటలో ఆ గ్రామానికి చెందిన బండారు శిరీష ప్రవీణ్ 41 వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఎర్రగుంట్లలో కొమ్మలపాటి వెంకటయ్య 32వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. తాతిరె డ్డిపల్లి గ్రామంలో ఎర్రబోయిన నారాయణరెడ్డి 26 వేల రూపాయలకు, నల్లగుంట్లలో మునగనూరు మనోజ్ 31,000 రూపాయలకు, బ్రాహ్మణపల్లి లో జాజం రంగా 3,000 రూపాయలకు, పురుషోత్తమణి పల్లెలో కందుల రఘురామిరెడ్డి 25,000 రూపాయలకు ,కొమరోలు లోని ప్రధాన ఆలయంలో నిర్వహించిన వేలం పాటలో ఇటుకల శీను 25 వేల రూపాయలకు వరసిద్ధి వినాయక స్వామి లడ్డును కైవసం చేసుకున్నారు.

# పెట్రోల్ బంకు, రేషన్ షాపులను తనిఖీ చేసిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 29**

కొమరోలు మండలంలోని పెట్రోల్ బంకులు ,చౌక ధరల దుకాణాలను శుక్రవారం కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ప్రతి నెల చివరి వారంలో పెట్రోల్ బంకులు రేషన్ షాపులు , మినరల్ వాటర్ కేంద్రాలు తదితర వాటిని తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా జిల్లాలోని తాసిల్దారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కొమరోలు తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి కొమరోలులోని లలిత పెట్రోల్ బంకును సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా పెట్రోల్, డీజిల్ నాణ్యత, ధరలు, కొలతలు, రికార్డులు తదితర వాటిని పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే డీజిల్, పెట్రోల్ విక్రయించాలని, నాణ్యత, కొలతలలో వ్యత్యాసాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందితే చట్టపరమైనచర్యలు తీసుకోవటమే కాకుండా, పెట్రోల్ బంకును సీజ్ చేయవలసి ఉంటుందని ఆమె హెచ్చరించారు. కాగా నాగిరెడ్డిపల్లె ,తాటిచెర్ల, అక్కపల్లె తదితర గ్రామాలలోని చౌక ధరల దుకాణాలను ఆకస్మికంగా సందర్శించి స్టాక్ ను పరిశీలించారు. వినియోగదారులకు సక్రమంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలని ,ప్రభుత్వం నిర్ణయించిన సమయాలలో రేషన్ షాపులు తెరిచి ఉంచాలని ఆమె డీలర్లను కోరారు. నిత్యవసర వస్తువులు పంపిణీలే ఎలాంటి అక్రమాలు జరిగినా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు తాసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రంగనాయకులు, వీఆర్వోలు నాయబ్ రసూల్ ,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

## హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 29**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను మరియు తెలుగు భాషా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల వారు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి గారు, ఎస్. అనసూయ దేవి గారు, వ్యాయామోపాధ్యాయులు పి. రామా నాయక్ మరియు హెచ్ . రామా నాయక్, తదితరులు క్రీడా జ్యోతి ప్రజ్వలన , క్రీడా ప్రతిజ్ఞ చేసి ,మేజర్ ధ్యాన్ చంద్ గారి చిత్రపటానికి మరియు గిడుగు రామ్మూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు -ఉపాధ్యాయులు. మాట్లాడుతూ హెచ్.ఎం - పి.శ్యామ్ ప్రసన్న తాంజలి మరియు ఎస్.అనసూయ దేవి వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోను ముందంజలో ఉండాలని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు వి.నాగ మూర్తి మాట్లాడుతూ ధ్యాన్చంద్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కోరారు. స్టాఫ్ సెక్రటరీ షేక్.రహమత్ మాట్లాడుతూ ఆటలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ మాట్లాడుతూ భారత క్రీడారంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం మేజర్ ధ్యాన్ చంద్ అని, స్ఫూర్తిదాయక జీవితాన్ని , క్రీడల ఆవశ్యకతను , ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఫిజికల్ డైరెక్టర్ -2 హెచ్. రామా నాయక్ మాట్లాడుతూ విశ్వ విజేతగా నిలిచిన హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్, అత్యంత క్రీడా నైపుణ్యత కలిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన "మెరుపు వీరుడు"అని కొనియాడారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు (విద్యార్థులకు) బహుమతులు ప్రధానం చేసి, ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి. శ్యాం







ప్రసన్న తాంజలి, ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ , హెచ్.రామా నాయక్, సీనియర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జి. విజయ మాణిక్యం, వి. నాగ మూర్తి , ఎస్. అనసూయ దేవి, షేక్.రహమత్ , టి. వెంకట శివ, షేక్. అబ్దుల్ సలాం, డి. పోలయ్య , కె. కిరణ్ కుమార్ , కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బి, ఎం.కె.మహా దేవి, కె. ఆవులయ్య ,కె. ప్రసాద్ ఆర్ట్ యం. అనిత వర్క్ ఎడ్యుకేషన్ ఒకేషనల్ ట్రైనర్ సయ్యద్ నాయబ్ రసూల్ ఐ.టి టి. నరేష్ (అగ్రికల్చర్. యన్. కార్తీక్ ఎలక్ట్రానిక్, ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్.శ్రీరామ్,రామా సుబ్బారెడ్డి, డి. మధు, టి. సౌమ్య , జెడ్.సౌజన్య, ఎస్.యం.ఎస్. చైర్మన్ షేక్. ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డు వేలంపాటలో 30 లక్షలకు కైవసం చేసుకున్న పాలుగుళ్ళ మోహన్ రెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 29**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలలో భాగంగా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద లడ్డు వేలంపాటను నిర్వహించారు కాగా లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన పాలుగుళ్ళ మోహన్ రెడ్డి 30 లక్షల 116 రూపాయలకు కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రజలు సాలువతో సత్కరించి అభినందించారు అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం కుటుంబ సభ్యులు భక్తులు డప్పు వాయిద్యాలతో ఇంటి దగ్గరకు ఊరోగింపుగా తీసుకెళ్లారు మండలంలో అయ్యలూరివారిపల్లి వినాయకుడు లడ్డు పాటకు ఎంతో ప్రాముఖ్యత ఉంది మండలంలోని ప్రజలందరూ లడ్డు పాట ఎన్ని లక్షల్లో ఉంటుందని ఆసక్తి గా ఎదురు చూస్తుంటారు లడ్డు వేలంపాటకు జనాల్లో క్రేజ్ పెరిగింది ఈ గ్రామంలో కనీసం లడ్డుకు భక్తులు పోటాపోటీగా ఈ ఏడాది రికార్డు స్థాయిలో భారీ ధర పలకడంతో నిర్వాహకులు గ్రామస్తులు సంతోష వ్యక్తం చేశార ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గణపతి లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

# పోట్లపాటి వారి వివాహ వేడుకలో మాజి ఎమ్మెల్యే అన్నా



**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు29**

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామంలో పోట్లపాటి వెలుగొండయ్య,సాలమ్మ కుమారుడు వివాహ మహోత్సవంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అనిల్ కుమార్,శ్రావ్య లను ఆశీర్వదించారు. నూతన జంట సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఆయనతోపాటు వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# మాతృభాషలో అభ్యాసం సులభతరం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 29**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మాతృభాషలో అభ్యాసం సులభతరంగా ఉంటుందని మండల విద్యాశాఖాధికారులు రాజాల కొండారెడ్డి, జగన్నాథం ప్రసాద్ రావు లు అన్నారు మండలంలోని శీలంవారిపల్లి హై స్కూల్ ప్లస్ కేజీబీ విద్యాలయాల్లో నిర్వహించిన మాతృభాష దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలలో శుక్రవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి దశలోనే మాతృభాషలో నేర్చుకోవడం వలన చాలా విషయాలు సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు మాతృభాషలో బోధన అందించడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆలోచనల్లో సృజనాత్మకత పెంపొందుతుందని తెలిపారు వ్యావహారిక భాష ఆచరించడం జరిగిన తర్వాత మాత్రమే అందరికీ చదువుకోడానికి అవకాశాలు పెరిగాయని అన్నారు తెలుగు భాష ఉన్నతకి గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు అమోఘమని కొనియాడారు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జరుపుకుంటున్న జాతీయ క్రీడ దినోత్సవం లో భాగంగా కెజిబివి విద్యాలయం శీలంవారిపల్లి హైస్కూల్ లో క్రీడా సంబరాలు నిర్వహించారు క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు ఇండియా మిషన్ లో భాగంగా 3 రోజులపాటు కార్యక్రమాలు జరుగుతున్నాయని అందరూ విద్యార్థులు కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, ప్రధానోపాధ్యాయులు బి ప్రసాద్, సీఆర్పీ సతీష్ కుమార్, పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

